తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
మంగళవారం
18 ఫిబ్రవరి 2025
పేజీలు : 8

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

# పెద్దగట్టు జాతర

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- సమ్మక్క-సారక్క తరువాత అంతటి ప్రాశస్త్యం కలిగిన జాతర
- చారిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఆధ్యాత్మిక వారసత్వానికి పెద్దగట్టు జాతర పెట్టింది పేరు
- మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత
- ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దగట్టు జాతర ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణంలో మంత్రి భక్తులతో కలిసి భేరి మ్రోగించారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క-సారక్క తరువాత దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర అంతటి ప్రాశస్త్యం కలిగిందన్నారు.చరిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.16వ శతాబ్దంలో మొదలైన ఈ జాతర పురాతన సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందన్నారు. అటువంటి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా జరిగేలా రెండేళ్ళకు ఒక మారు జరుగుతున్నఈ జాతరకు భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతరను పురస్కరించుకుని ఐదు కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రం నలుమూలల నుండి మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర మిగతా2లో

రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా చిత్రాలు 5,6,8 పేజీల్లో
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

## తెలంగాణ ప్రదాత.. స్వరాష్ట్ర విధాత

### దశాబ్దాల కలను సాకారం చేసిన జాతిపిత..

- తెలంగాణ గడ్డ ఉన్నంతకాలం తరం నుంచి తరానికి పారాడే పేరు కేసీఆర్
- కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొట్టం శివ యాదవ్



**మర్రిగూడ, ఫిబ్రవరి 17,( జనంసాక్షి)** కెసిఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమ కారుడు కొట్టం శివ యాదవ్, సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు కొట్టం శివ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ మూడు అక్షరాలు తెలంగాణగడ్డ ఉన్నంతకాలం తరం నుంచి తరానికి పారాడే పేరు కేసీఆర్. తెలంగాణ ఆత్మగౌరవాన్ని సమున్నత శిఖరంగా ఎగరేసిన మహానేత కేసీఆర్, రెండున్నర దశాబ్దాలుగా ఆయన పేరు తలచుకోకుండా



# డైరీ కాదు.. రాజ్యాంగం పట్టుకో..!



- నీ పదేళ్ల డైరీ విప్పితే...?
- రాచరికపు బుద్దులు మానుకొని రాజ్యాంగాన్ని అనుసరించే వ్యాఖ్యలు చేయండి
- పదేళ్లు డైరీ వెంట తిరగబట్టే 50 వేల ఓట్లతో ఓడాల్సి వచ్చింది
- మళ్లీ డైరీ రాసుకుంటూ పోతే ఉన్న క్యాడర్ దూరం అయ్యే అవకాశం

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** డైరీ రాయడం అంటే, మీ ఆలోచనలు, భావాలు, అనుభవాలు, సంఘటనల గురించి వ్రాయడం. డైరీ రాయడం వల్ల మీరు మీ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తీకరించవచ్చు, మీ జీవితంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకోవచ్చు. డైరీ రాయడం మీ వ్రాత నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, మిమ్మల్ని భాషలో మరింత నిష్ణాతులుగా చేస్తుంది. అంతటి ప్రాముఖ్యత కలిగిన డైరీ రాయడాన్ని ఇప్పుడు హెచ్చరికల కోసం బెదిరింపుల కోసం రాస్తున్నట్లు రాజకీయ నాయకులు స్టేజీల మీద హీరో ఫోజులకు , కింది స్థాయి క్యాడర్ జారిపోకుండా నిలకడగా ఉండాలనే ఉద్దేశంతో ఈ డైరీల డైలాగ్ లు వాడుకలోకి వచ్చాయి.

ఆంధ్ర ప్రదేశ్ లో నారా లోకేశ్ డైరీల ప్రస్తావన తెచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత డైరీ సంగతి పక్కన పెట్టి పాలనను గాడిలో పెట్టి ప్రజా మనస్సులను గెలవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. డైరీ విప్పి మళ్లీ చదువుకుంటూ పోతే ఈ ఐదేళ్ల సమయం సరిపోదు. కాబట్టి డైరీ రాస్తున్నామంటే ఉత్సాహంగా చప్పట్లు కొట్టిన ప్రజలు డైరీలో రాసిన వారి వెంట పడి ప్రతీకారం తీర్చు కుంటూ పోతామంటే హర్షించరు. డైరీతో రాజకీయం చేస్తామంటే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం ఉండదు. మిగతా2లో



# రోడ్డు మరమ్మత్తు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

- కంకర డస్టు వేసి నీళ్లు కొట్టకుండా వదిలివేసిన వైనం
- దుమ్ములేసి ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు
- గుర్రంపోడు మండలంలో పలుచోట్లు ఇదే తంతు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**గుర్రంపోడు మండలం ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** చేపూర్ నుంచి మోసంగి పుట్ట వరకు గత కొంతకాలం నుండి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. ఎక్కడైతే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందో అక్కడ రోడ్డును పెగిలించి కొత్తగా కంకర. డస్టు వేసి చదును చేస్తున్నారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ దుమ్ము రాకుండా ఉదయం సాయంత్రం నీళ్లు కొట్టి చదును చేయాల్సి ఉన్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నీళ్లు కొట్టకుండా ఉండేసరికి ప్రమాదాలు జరుగుతున్నాయని చేపూర్ సమీపంలో వాహనాలు వెళ్లే సమయంలో వస్తున్న దుమ్ముకి ఎదుటి వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారులు పర్యవేక్షణ కోరవడడంతో రోడ్డు మరమ్మత్తులు చేసేటప్పుడు రోడ్డుపై కనీసం సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్ ఇష్టరితిని వ్యవహరిస్తున్నారు ఆరోపిస్తున్నారు . నత్తనడకన పనులు చేస్తూ. కంకర రాళ్లపై వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయిందని అంటున్నారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మత్తులు జరుగుతున్న చోటు నిత్యం నీళ్లు కొట్టి చదును చేసి దుమ్ము రాకుండా చూడాలని ఎక్కడికక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు. స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక పెద్దగట్టు జాతర : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వంటి రాష్ట్రాల నుండి 30 లక్షల పై చిలుకు భక్తులు ఈ పూజలలో పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. అందుకు తగినట్లుగానే మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తుల రాకపోకలతో పాటు వారి అవసరాల కోసం ప్రత్యేక పర్యవేక్షణ పెట్టడంతో పాటు తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, వైద్య శిబిరాలు, క్యూ నిర్వహణ వ్యవస్థలను సమర్థంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. లక్షలాది భక్తులు జాతరకు వస్తారని, వారికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. వాహనాల రద్దీతో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఉండేందుకు గాను హైదరాబాదు-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేశారన్నారు. అదనపు పోలీస్ సిబ్బందితో పాటు పర్యవేక్షణనిమిత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు. భక్తుల అధిక రద్దీని దృష్టిలో



ఉంచుకొని కఠిన ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారని, విజయవాడ వెళ్ళే వాహనాలను నార్కెట్ పల్లి, మిర్యాలగూడ, కోదాడ మార్గం ద్వారా మళ్లించారు. విజయవాడ నుండి హైదరాబాదుకు వచ్చే వాహనాలను కోదాడ, మిర్యాలగూడ, నల్గొండ మార్గం ద్వారా మళ్లించారన్నారు. భారీ వాహనాలను జాతర ప్రాంగణానికి సమీపంలో నిలిపివేయకుండా చర్యలు తీసుకున్నట్లు



తెలిపారు. ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్సల నిమిత్తం ప్రత్యేక వైద్య బృందాలతో పాటు అత్యవసర వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు. తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు మరియు శుభ్రత కోసం ప్రత్యేకించి పారిశుద్ధ్య కార్మికులను నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నరసయ్య యాదవ్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టిపిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభ జయప్రదానికి ఎన్డీ ప్రచారం

కారేపల్లి, ఫిబ్రవరి17(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఈనెల 20న హైదరాబాద్‌లో జరుగు బహిరంగ సభ జయప్రదం చేయాలని సోమవారం కారేపల్లి మండలంలో ప్రచారం



నిర్వహించారు. ఎన్డీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ పేరుపల్లి ప్రాంతంలో మిర్చి తోటల వద్దకు వెళ్ళి కూలీలతో ప్రభుత్వ పథకాల అమలు పోరాటాలకు సన్నద్ధం కావాలని కోరారు. బూర్జువా పార్టీలు అధికారం కోసం ప్రజలను మభ్యపుచ్చటానికి ఎన్నికల హామీలు ఇవ్వటం తర్వాత మాటమార్చటం అలవాటుగా మారిందని విమర్శించారు. హామీల అమలుకు ప్రజలు పట్టుపట్టు పోరాటాలు చేయాలని కోరారు. 20వ తేదిన హైదరాబాద్‌లో జరుగు బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్డీ నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, అలెం చంద్రయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొట్టం శివ యాదవ్

తెలంగాణ బిడ్డలు, ఆయన నామస్మరణ చేయకుండా ప్రత్యర్థులు ఒక్కరోజు వెల్లదీయ లేకుండా ఉండలేని అనివార్యతను సృష్టించారంటే అతిశయోక్తి కాదు. ఉమ్మడి రాష్ట్రంలో ద్వితీయశ్రేణి ప్రాంతంగా ఉన్న తెలంగాణను... ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉన్న తెలంగాణ ప్రజలను... అసలే శ్రేణో తెలియకుండా ఉన్న రాజకీయ నాయకులను 'ఇదిరా తెలంగాణ' అని గల్లా ఎగురవేసి నిలిపిన ధీశాలి ముమ్మాటికీ కేసీఆరే. ఇది ఆయన ప్రత్యర్థులు సైతం కాదనలేని సత్యం. తెలంగాణలోని సబ్బండ వర్గాల ఆత్మగా మార్గదర్శి. కాటగలిసిన తెలంగాణను 14 ఏండ్ల సుదీర్ఘకాలం ఉద్యమింది 'రాష్ట్రం'గా ఆవిర్భనం చేలా ఆవిరళ కృషిచేసిన పోరాటయోధుడిగా నిలిది.. సాధించిన తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన దార్శనిక పాలకుడిగా చరిత్ర సృష్టించి మహానేతగా నిలిచారు కేసీఆర్ అని అన్నారు.

# డైరీ కాదు.. రాజ్యాంగం పట్టుకో..!





ఎప్పటికైనా.. ఎక్కడైనా రాజ్యాంగమే పని చేస్తుంది. రాజ్యాంగాన్నే ప్రజలు ఆమోదిస్తారు, స్వాగతిస్తారు. రాజ్యాంగంలో ప్రజాస్వామ్యం ఉంటుంది. డైరీ గురించి మాట్లాడేవాళ్లలో రాచరికపు పోకడలు స్పష్టంగా కనిపిస్తాయి. రాజ్యాంగాన్ని అనుసరించే వాళ్లు డైరీ, ప్రతీకారాల గురించి మాట్లాడరు. రాజకీయం గా ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన , ఎన్ని అవ మానాలు, సంక్షోభాలు వచ్చినప్పటికి కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగం తప్పా మరో మాట మాట్లాడటం లేదు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తాపత్రయ పడుతున్నారు. ఎలాంటి సంధర్భంలో అయినా రాజ్యాంగాన్ని వీడటం లేదు. రాజ్యాంగాన్ని సంపూర్ణంగా గౌరవించే వ్యక్తిగా రాహుల్ గాంధీకి ప్రపంచ వ్యాప్తంగా పేరొచ్చింది.

**కవితక్క పింక్ డైరీ..!**

ఇప్పుడు యంఎల్ సి కవిత పింక్ డైరీ రాస్తున్నట్లు పేర్కొని కొత్త వివాదానికి తెరలేపారు. ఆమె వ్యాఖ్యలు రాచరికపు పోకడలకు అద్దం పడుతున్నాయి. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికై రాచరిక వ్యవహారశైలి సరైనది కాదని ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నారు. మేధావుల్లో డైరీల చర్చ నడుస్తుంది. ఈ అహంకారపు మాటలు , రాచరికపు వ్యవహార శైలి మానుకుంటే మంచిదని ఇలాంటి తలబిరుసు మాటలే కేసిఆర్ పార్టీని అగాధంలోకి నెట్టాయని పేర్కొంటున్నారు. ఒకవేళ డైరీలు తెరవాలంటే బిఆర్ఎస్ చేసిన తప్పులు లేవా?.. ఇతర పార్టీల వారిని వేధించిన తీరు లేదా..? , చేసిన ఎన్ కౌంటర్లు లేవా..? , దోచుకున్న దోపిడి లేదా..?, బిఆర్ఎస్ వాళ్లు జోక్యం చేసుకోకుండా మిగిలిపోయినా అంశం అంటూ ఏదైనా ఉందా..? నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నాడు అరెస్ట్ చేసి కమార్తె వివాహంలో లేకుండా చేయలేదా ..?, అరెస్టులతో , గృహ నిర్బంధంలో ఉంచలేదా..?, మంద కృష్ణ మాదిగను , గద్దర్ , అందెశ్రీలను అణచివేయలేదా..? కాబట్టి డైరీలు రాయాలని మనం అనుకుంటే అవతలి వారికి కూడా డైరీ ఉంటుందనే విషయాన్ని రాజకీయ పార్టీలు గ్రహించాలి.

**ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ డైరీ**

కవిత తర్వాత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పింక్ డైరీ పట్టుకొని ప్రసంగిస్తున్నారు. పువ్వాడ రాజకీయ జీవితం మొత్తం కక్షపూరితంగానే వ్యవహరించారనే ఆరోపణలున్నాయి. తనకంటే మరో నాయకుడు ముందుండకూడదని భావించే మనస్తత్వం పువ్వాడది. సిపిఎం పార్టీని , కాంగ్రెస్ పార్టీని నిలువరించడంలో పువ్వాడ చేయని కుట్ర లేదు. ప్రశ్నించిన విలేకరుల నుంచి మొదలు , రాజకీయ పార్టీ నాయకుల వరకు అణగతొక్కడమే ధ్యేయంగా పెట్టుకున్నారు. తన కోటరీలో ఉన్న వారు అనేక అక్రమాలు , కబ్జాలు , దోపిడిలు , గంజాయి కేసుల్లో , డబుల్ బెడ్ రూంలు ఇప్పిస్తామని సామాన్య ప్రజానీకానికి అండగా నిలిచి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారనే ఆరోపణలు, ఆధారాలు ఉన్నాయి. సిపిఎం , కాంగ్రెస్ , రాజశేఖర రెడ్డి స్థూపాలు కూల్చారు. తన పార్టీ గెలవని డివిజన్ లో సైతం ఐరన్ ఫ్రేమ్ లో పెద్ద పెద్ద హోర్డింగులు అమర్చుకున్నారు. రఘునాథపాలెంలో , ఖమ్మం నగరంలో పువ్వాడ అనుచరులు చేయని దందా లేదు. చేయని తప్పు లేదు. వాటన్నింటికి సంబంధించి డైరీ అధికార పార్టీ వద్ద ఉంది. ఆ డైరీ విప్పితే పువ్వాడ గాని, పువ్వాడ అండ చూసుకొని సమాజంలో పెట్రేగిపోయిన నాయకులు , అధికారులు బతికిబట్టకట్టగలరా..? జీవో నం 58, 59 నుంచి మొదలుకుంటే ఒకటి కాదు రెండు కాదు చెప్పుకోనన్ని తప్పులున్నాయి. పింక్ డైరీ పట్టుకునే వాళ్లను చూస్తే గురివింద సామెత గుర్తొస్తుందని ప్రజాస్వామికవాదులు అంటున్నారు. ట్యాంక్ బండ్ నిర్మాణంలో నాసిరకం , ఐటి హబ్ లో నాసిరకం , కొత్త బస్టాండ్ నిర్మాణంలో నాసిరకం , ప్రకాశ్ నగర్ చప్టాలో నాసిరకం , డబుల్ బెడ్ రూంలలో నాసిరకం ఇలా అన్నింటిలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రజా ధనాన్ని దోచుకున్నారు. ఆ డైరీ విప్పితే ఎక్కడ ఉంటారో, అనివార్యంగా ఎక్కడ ఉండాల్సి వస్తుందో అర్థం చేసుకొని, పట్టుకోవాల్సింది డైరీలు కాదు..రాజ్యాంగాన్ని మాత్రమే అని గుర్తుపెట్టుకొని వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# జనసంద్రమైన... పెద్దగట్టు



**ఓ లింగా.. ఓ లింగా...**
**నామస్మరణతో మారుమ్రోగిన పెద్దగట్టు**
**ఆదివారం అర్ధరాత్రి గుట్టకు చేరిన దేవరపెట్టె**
**గంపలతో ప్రదిక్షణలు..**
**చౌడమ్మకు బోనాల సమర్పణ**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
తెలంగాణలోనే రెండో అతి పెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతర ఆదివారం అర్ధరాత్రి ఘనంగా ప్రారంభమైంది.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో పెద్దగట్టు జనసంద్రమైంది.ఓ లింగా.. ఓ లింగా... నామస్మరణ.. భేరీల మోతలు.. గజ్జెల చప్పుళ్ళు, సంప్రదాయ నృత్యాలతో పెద్దగట్టు పరిసరాలు మారుమోగిపోతున్నాయి.

**పెద్దగట్టుకు చేరిన దేవరపెట్టె..**
సూర్యాపేట మండలం కేసారంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవర పెట్టె ను ఆదివారం అర్ధరాత్రి కాలినడకన ఉరేగింపుగా పెద్దగట్టు(గొల్లగట్టు)కు తీసుకువచ్చారు.ఆ తర్వాత భక్తులు గంపలను నెత్తిపై పెట్టుకొని కాళ్లకు గజ్జెలు కట్టుకొని గొర్రెలకు అలంకరణ చేసి లింగమంతుల స్వామి గుడి చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణలు చేశారు.ఆదివారం రాత్రి కేసారంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టిపిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఘనంగా చౌడమ్మకు బోనాలు..**
సోమవారం తెల్లవారుజాము నుంచే స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.యాదవ పూజారులు పోలు ముంతలు బొట్లు కంకణ అలంకరణలు చేసి బోనం వండుకుని లింగమంతులస్వామికి నైవేద్యం సమర్పించారు.చౌడమ్మ తల్లికి తొలి గొర్రె, వర్ధ గొర్రె, బద్దేపాల గొర్రె,బోనాలు సమర్పించారు.

**నేడు చంద్ర పట్నం..**
పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరలో

**భారీగా తరలివచ్చిన భక్తులు..**
ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే పెద్దగట్టు జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వచ్చారు.ఆదివారం రాత్రి నుంచే పెద్దగట్టు పరిసరాలన్ని జనసంద్రమయ్యాయి. సోమవారం తెల్లవారుజాము నుండే స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా బారులు తీరారు.గంపలతో ప్రదక్షణ చేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.జాతర రెండో రోజు సోమవారం పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.


















# హమాలీ4వ, రాష్ట్ర మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ : టియుసిఐ



**ఇల్లందు ఫిబ్రవరి 17 జనంసాక్షి :** ఫిబ్రవరి 21 రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో హమాలీ & మిల్ వర్కర్స్ కు సమగ్ర చట్టాన్ని చేయాలి .తెలంగాణ ప్రగతిశీల హమాలి & మిల్ వర్కర్స్ యూనియన్ పాల్గొని మాట్లాడిన పాయం వెంకన్న, జిల్లా నాయకులు టియుసిఐ అనుబంధం రాష్ట్ర నాల్గవ మహాసభకు ముద్రించిన గోడపత్రికలను ఈరోజు ఇల్లందు గిరిజన కార్పొరేషన్, జిసిసి హమాలీల జనరల్ బాడీలో ఆవిష్కరించారు. ఈజనరల్ బాడీలో టియుసిఐ జిల్లా నాయకులు పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు మూడు లక్షలకు పైగా వివిధ రంగాల్లో హమాలీ మిల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లై ఎఫ్సిఐ గ్రానైట్ మార్బుల్ ప్రభుత్వ ప్రైవేట్ గోదాంలో మార్కెట్ రైల్వే ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్ బజార్ హమాలీ జట్టు మూట కళాసి దడవై పేరుతో వీరిని పిలుస్తారు. రైస్ మిల్ ఆయిల్ విత్తన శుద్ధి జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులలో పనిచేసే ఆపరేటర్స్ మేస్త్రి హమాలీ దినసరి మహిళా కూలీలు గుమస్తాలుగా కార్మికులుగా పనుల్లో కొనసాగున్నారు. ఎగుమతులు దిగుమతులు నిలుపుదల చేస్తే ఎక్కడ పని అక్కడ ఆగిపోతుంది, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడంవల్ల పాలకుల నిర్లక్ష్యం అర్థమవుతుందన్నారు. హమాలీ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారు అంతేకాకుండా కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయ ద్రాక్షణాలపై ఆధారపడి ఉన్నాయని వారన్నారు పని భద్రతా హక్కులు లేకపోవడం వల్ల చాలా దయనీయమైన పరిస్థితిలో కార్మికులు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం హమాలీల రాష్ట్ర మహాసభ ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన భవనంలో ఈనెల 21న మహాసభ జరుగుతుందని ఈ మహాసభకు హమాలీలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ అమాలి నాయకులు గట్టు ఎలేందర్, మోటం సంపత్, బొల్లా సీతారాములు, బొల్లి రవి, భాజ్య శీను, సందీప్ పవన్ కళ్యాణ్, వార శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి క్వింటాలుకు 25 వేలు ధర నిర్ణయించి
# ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**కల్లూరు ఫిబ్రవరి 17(జనం సాక్షి)** మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కల్లూరు మండలం లో పలు గ్రామాల్లో మిర్చి కల్లాలు, మిర్చి తోటల్లో రైతులను కలుసుకొని18 వ తేదీ మంగళవారం ఖమ్మంలోని మిర్చి మార్కెట్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ముదిగొండ అంజయ్య , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణార్జునరావు మాట్లాడుతూ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.మిర్చి కింటాకు రూ 25వేలుధర నిర్ణయించి ప్రభుత్వం నా ఫెడ్, మార్క్ ఫెడ్ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత సీజన్ ప్రారంభం లో మిర్చి కింటాకు ఇరవై మూడు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని అన్నారు. వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని మరోవైపు సగం కి ధర పడిపోయి మిర్చి రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు రైతులు మాదల వెంకటేశ్వరరావు, గింజుపల్లి అర్జున రావు,సంపసాల ముత్తారావు,రాయల కిషోర్ గింజపల్లి రాంబాబు,కొమ్మినేని వెంకటయ్య,ఏలూరు కిరణ్ ,తదితర రైతులు పాల్గొన్నారు.



# మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా**

**ఖమ్మం రూరల్,ఫిబ్రవరి 17(జనంసాక్షి)** మిర్చి పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడంతోపాటు బోర్డు ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ముత్తగూడెంలో రైతు సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ... వడ్డీలు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతు నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఆ రైతు కష్టాన్ని వ్యాపారులు , అధికారులు సొమ్ము చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. తక్షణమే ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు మిడ కంటి చిన్న వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... గత సంవత్సరంలో కింటా ధర రూ. 25వేలు పలికినప్పుడు నేడు 9, 10, 11వేలకు పడిపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది అధికారులు, దళారులు కలిసి చేస్తున్న నాటకంగా కనిపిస్తుందన్నారు. ఈ వ్యవహారాలను నిరసిస్తూ మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని నేటి ఉదయం 10 గంటలకు ఖమ్మం లోని మిర్చి మార్కెట్ వద్ద సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బానోతు రాంకోటి ,ఎడ్లపల్లి శంకరయ్య ,సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మామిడి శంకర్ రెడ్డి, వెన్నం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన

**సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నేతఆవునూరి మధు**



**టేకులపల్లి, ఫిబ్రవరి 16 (జనం సాక్షి):** బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగి స్తుందని, ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు డిమాండ్ చేశారు. ఈనెల 20వ తారీఖున చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం టేకులపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. చలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రదర్శన, బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ,నర్సింగు,ఎట్టి నరసింహా రావు, గుగులోతు రామచందర్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, బోడా మంచా, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు నోముల భానుచందర్, తోటకూరి సతీష్,చింత భద్రం,ధనసరి నరేష్,భూక్య మహేష్, ఊకే సురేష్,గుగులోతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటించకుంటే
# జరిమానా

**ఖమ్మం, (జనం సాక్షి):** నిర్మాణ సమయంలో నిబందనలు పాటించకుంటే జరిమానా విధిస్తామని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది తెలిపారు. సోమవారం ఖమ్మం కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలో మేకలబండ పార్క్ -2 ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల మూలమలుపు వద్ద కొత్తగా నిర్మిస్తున్న ఇంటి యజమాని మెటీరియల్స్ ను నడిరోడ్డుపై నిల్వ చేసి నిర్మాణం చేపడుతుండటంతో స్థానికుల,వాహనదారుల పిర్యాదు మేరకు కమిషనర్ ఆదేశాలతో శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య ఆ స్థలాన్ని పరిశీలించారు. యజమానికి రూ. 10 వేల జరిమానా విధించారు. ఆయన వెంట శానిటేషన్ సిబ్బంది, కె మల్లయ్య, జవాన్ శివారెడ్డి ,భద్రయ్య,విష్ణు,గుమ్మడి. రమేష్ ఉన్నారు.

# మిస్డ్ కాల్ వస్తే తిరిగి కాల్ చేయవద్దు

**దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి**




**దమ్మపేట ఫిబ్రవరి 17 (జనం సాక్షి):** దమ్మపేట మండల ప్రజలకు ఎస్సై సాయి సాయి కిషోర్ రెడ్డి ముఖ్య విజ్ఞప్తి చేశారు. గుర్తుతెలియని నెంబర్ ల నుంచి మిస్డ్ కాల్స్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో తిరిగి ఆ నెంబర్లకు ఫోన్ చేయవద్దని దాని ద్వారా సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడే అవకాశం ఉందని,కనుక ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని చదువుకున్నవారు చదువుకోని వారికి సైబర్ మోసాలపై అవగాహన కల్పించి సమాజ శ్రేయస్సు కై సైబర్ మోసాలని అరికట్టటానికి ప్రతి ఒక్కరు తమవంతుగా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని కోరారు ం371(5),ం381(2).నంబర్ల నుంచి ఫోన్ చేసి చ90,చ09 నంబర్లను తమ ఫోన్ల నుంచి డయల్ చేయమని అడిగితే ఎట్టి పరిస్థితుల్లో అలా చేయవద్దని అలా చేసినచో సైబర్ మోసగాళ్లు తమ ఫోన్లను హ్యాక్ చేస్తారని తెలిపారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైనచో వెంటనే 1930కు సంప్రదించాలని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## ఫిబ్రవరి 24 న మున్నూరుకాపుల
# నిరసన ర్యాలీ

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 17:** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కుల గణన లో మున్నూరు కాపుల కు జరుగుచున్న అన్యాయం పై ఈ నెల ఫిబ్రవరి 24వ తేదీ న కొత్తగూడెం భారీ నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు మున్నూరు కాపు సంగం అధ్యక్షులు కాసా హనుమంతరావు తెలిపారు. సోమవారం మున్నూరు కాపు సంగం భవనం లో జరిగిన సమావేశం లో సంగం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్టం చేసిన కుల గణన లో మున్నూరు కాపు ల సంఖ్య చాలా తక్కువగా చూపెట్టి మున్నూరు కాపుల కు తీవ్ర అన్యాయం చేసారని అన్నారు. కావున ఫిబ్రవరి 24న జరిగే శాంతి యుత నిరసన ర్యాలీతో భారీగా పాల్గొని ప్రభుత్వంకు మున్నూరు కాపుల ఐక్యత తెలియ జేయాలని అన్నారు.ఈ బి జె పి జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ కాపు సీతా లక్ష్మి,నాయకులు కాసుల వెంకట్, బీమా శ్రీధర్, కాంపెల్లి కనకేష్, చింత నాగరాజు, బండారి రుక్మాంగదర్ ,కాపు కృష్ణ, నేరెళ్ల పిడుగు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కాసా హనుమంతరావు కార్యదర్శి లింగాల గోపాలకృష్ణ కోశాధికారి సత్యనారాయణ, చావ పురుషోత్తం జోగం తారక్, ఏం సత్యనారాయణ, కోల నరసయ్య , ముత్యాల హనుమంతు , ఆది రామస్వామి, నాగేశ్వరరావు తదితరులు

# తెలంగాణ రాష్ట్ర సాధకుడు.. కెసిఆర్..

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



తిరుమలగిరి (సాగర్) లో మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను, సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



మర్రిగూడలో తెలంగాణ సాధకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ ,యువ నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్ కొనియాడారు. మండలంలోని యరగండ్లపల్లిలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



చిట్యాల మండలము వెలిమినేడు గ్రామంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం నిర్వహించారు.



హుజూర్ నగర్ నియోజకవర్గ గిరిజన నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గిరిజన నాయకులు, మలిదశ తెలంగాణా ఉద్యమకారుడు, న్యాయవాది నగేష్ రాథోడ్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పాలు, పండ్లు, బ్రేడ్ ప్యాకెట్ లను పంచి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



చిట్యాల పట్టణంలో బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



రామన్నపేటలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించామని నాయకులు తెలిపారు.



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను సోమవారం ఆత్మకూరు మండల పరిధిలోని ఎన్నికల దండు మైసమ్మ ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో కేకులు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.




తుంగతుర్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ అని సూర్యాపేట జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. టిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.




దేవరకొండ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో కే సి ఆర్ జన్మదిన వేడుకలు



మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



నేరేడుచర్లలో బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సిఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన కూడలి వద్ద అల్పాహారం అందజేశారు. అనంతరం నేరేడుచర్ల మండలం సోమారం గ్రామ పంచాయతీ పరిధిలోని సోమప్ప దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు నాటారు.



చంద్రుగొండలో సందర్భంగా మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



అన్నపురెడ్డిపల్లి మండలంలో మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర రథసారధి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ బాపు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు అధ్యక్షతన కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.



సూర్యాపేటలో ... ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు..



## ఘనంగా తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి

# కేసీఆర్ జన్మదిన వేడుకలు





సోమవారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ వద్ద కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద కేక్ కట్ చేశారు.



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



నేరేడుచర్ల లో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సిఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా,సోమారం సోమప్ప దేవాలయంలో,కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలని బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కనగల్లులో రైతు బాంధవుడు, పేదల పెన్నిధి, తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కెసిఆర్ గోత్ర నామంతో ఆయన పేరున అర్చన చేయించి అనంతరం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక పూజలు చేశారు.



కొండమల్లేపల్లిలో అనితర సాధ్యుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన గొప్ప నాయకుడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని రైతు బంధు మాజీ మండల అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



.సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు ఆదేశానుసారం చింతపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై కేకు కటింగ్ నిర్వహించారు.





కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు మెయిన్ సెంటర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ , మాజీ ఎంపీపీ బీరవెల్లి రఘు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుపాలెపు రామారావు, పలువురు పార్టీ శ్రేణులతో కలిసి కెసిఆర్ జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు.



ఖమ్మం రూరల్ మండలంలోని కస్నా తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.సాహో తెలంగాణ, జయహో కేసీఆర్ నినాదాలతో మండలంలో హోరెత్తింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, సరాష్ట్ర సాధకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను తండా గిరిజన రైతులు, ఇతర రైతులు సంబురంగా జరుపుకున్నారు.తాము పండించిన పంటలలో ఏండ్ల తరబడి కేసీఆర్ను చూసుకుంటున్నామని, సాక్షత్ అదే పంటలో రైతు పక్షపాతి జన్మదిన వేడుకలను జరుపుకున్న రైతులు కేసీఆర్ పట్ల తమకు ఉన్న అభిమానం మరోమారు చాటుకున్నారు.మిర్చి కల్లాలలో మిర్చి పంటతో హ్యాపీ బర్తే కేసీఆర్ అనే అక్షరమాలను తీర్చి దిద్దీ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పుట్టిన రోజు సంబురాలు జరుపుకున్నారు.

# చివరి మజిలీ కష్టమే.. ముస్లిం స్మశాన వాటిక కబ్జా

## రెవెన్యూ కార్యాలయం వెంబడి తిరిగిన స్పందించని అధికారులు

## పూర్వకాలం నుండి ఉన్న సమాధులు కూల్చివేత

**మర్రిగూడ, ఫిబ్రవరి 17,( జనం సాక్షి)**

మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 86 లో పూర్వకాలం నుండి ముస్లింలు ఈ భూమిలో సమాధులు ఖనన నిర్వహిస్తున్నారు, ధరణి పహాని ప్రకారం సర్వేనెంబర్86, లావుని పట్టా 1 ఎకరం9 గుంటల భూమి ఉంది, అనుభవ దారు కాలంలో 20 గుంటలలో ముస్లింల గోరీలు అని, పంగ బుగ్గయ్య 29 గుంటలు అని అధికారులు నమోదు చేయడం జరిగింది అయితే ఈ భూమి మొత్తం తనకు పల్లెటి రామయ్య అనే రైతు ఈ భూమిని తనకు అమ్మేడని ఈ భూమిలో స్మశాన వాటిక నిర్వహించవద్దని గ్రామ ముస్లింలతో గొడవకు దిగుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు, ముస్లింలు తెలిపిన వివరాల ప్రకారం వాస్తవానికి ఈ భూమి ప్రభుత్వ భూమిగా రికార్డులో ఉన్నప్పుడు నుండి పూర్వ కాలం నుండి ఇక్కడ స్మశాన వాటిక నిర్వహిస్తున్నారు, అధికారుల తప్పిదం వల్ల క్షేత్రస్థాయిలో పర్యటించకుండా ఈ భూమిని వేరే వాళ్లకు బదులైంచడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే మా స్మశాన వాటికకు హద్దులను కేటాయించి స్మశాన వాటికలు సమాధులను తొలగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.





# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి గా కొప్పుల దయానంద్

### నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్



**చింతపల్లి, ఫిబ్రవరి 17(జనంసాక్షి)**

సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ నల్లగొండ జిల్లా కోశాధికారి గా చింతపల్లి మండలానికి చెందిన కొప్పుల దయానంద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబు దారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు..

# ఎస్సై రామారావు చొరవతో పేద మహిళకు కృత్రిమ కాలు

## మానవత్వం చాటిన ఎస్సై రామారావు

**కారేపల్లి, ఫిబ్రవరి17(జనంసాక్షి) :**

ఖమ్మం టాస్క్‌ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు చొరవతో రోడ్డు ప్రమాదంలో కాలుపోయిన మహిళ మంచానికే పరిమితమైన మహిళకు సోమవారం విజయవాడలో కృతిమ కాలు అమర్చారు. కారేపల్లి మండలం గాంధీనగర్ కు ఎజ్జు సునిత 2022 అగష్టు మాసంలో ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదం కాలు నుజ్జునుజ్జు కాలు తీసేయాల్సి వచ్చింది. రెక్కాడితేకాని డొక్కాడని ఆ పేద కుటుంబం దుర్భర పరిస్థితి ఎదుర్కొంటుంది. కూలికి వెళ్ళాల్సిన భర్త రవీందర్ భార్య అవసరాలు తీర్చటానికి ఇంటికే పరిమితం కావల్సి వచ్చి ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు. కనీసం సునిత తన దైనదిన అవసరాలు కోసం కృతికాలు అమర్చితే కుటుంబానికి అసరా ఉంటుందని బాధితురాలు సునిత ధీనగాధను తుడుందెబ్బ నాయకులు సోది కోటేశ్వరరావు కారేపల్లి టాస్క్‌ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి తీసుకవచ్చారు. నాణ్యమైన ప్రొస్తేటిక్ లింబ్(కృత్రిమకాలు) కు రూ.లక్ష ఖర్చు అవుతుండటంతో ఎస్సై రామారావు స్వచ్ఛంద సేవకులైన విజయవాడకు చెందిన శ్రీనివాసరావు కు విషయం తెలిపారు. శ్రీనివాసరావు ఆర్ధిక సాయంతో ఇవాల్యూషన్ ప్రొస్తెటిక్ లింబ్స్ సంస్థ ప్రతినిధి జన్ను నాగరాజు ఆధ్వర్యంలో సునితకు విదేశాల నుంచి తీసుకవచ్చిన ప్రొస్తెటిక్ లింబ్‌ను సోమవారం అమర్చారు. దీంతో సునిత నడుస్తూ సాధారణ పనులు చేసుకుంటుంది. కఅత్రిమ కాలు అమర్చటానికి చొరవ చూఎ మానవత్వం చాటిన ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు, దాత శ్రీనివాసరావు లకు బాధిత మహిళ ఎజ్జు సునీత కుటుంభం కృతజ్ఞతలు తెలిపింది.





# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి..

**గుర్రంపోడు:ఫిబ్రవరి 17(జనంసాక్షి)**



విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆమలూరు గ్రామానికి చెందిన గుంజ భాస్కర్ (34) సోమవారం మధ్యాహ్నం తన పొలం వద్ద ఉన్న బోరు మోటారు పనిచేయక పోవడంతో స్టార్టర్ బాక్స్ తెరిచి ఫ్యూజ్ మారుస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్సై మధు తెలిపారు.

# స్వార్థ ప్రయోజనాల కోసం కొత్త యాదవ సంఘాలు

## అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

## వధువరులను ఆశీర్వదించిన నాయుకలు

**కారేపల్లి, ఫిబ్రవరి17(జనంసాక్షి) :**

దేశవ్యాప్తంగా అఖిల భారత యాదవ మహాసభ విస్తరించి ఉత్తర భారతదేశంలో ప్రభంజనం సృష్టిస్తుందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబుయాదవ్, జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అన్నారు. సోమవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎందరో ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు యాదవుల కీర్తిని చాటారన్నారు. కొందరు తమ స్వార్ధం కోసం యాదవుల ఐక్యతను దెబ్బతీయటానికి కొత్త సంఘాల పేరు తిరుగుతున్నారని విమర్శించారు. అఖిల భారత యాదవ మహాసభను అవహేళ చేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

వధువరులను ఆశీర్వదించిన నాయకుల

ఉసిరికాయలపల్లికి చెందిన రెడ్డిబోయిన తిరుపతిరావు - మల్లిక ల కుమార్తె శ్రీహారిక-సతీష్ యాదవ్ ల వివాహ వేడుకకు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో న జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బందారు ప్రభాకర్, పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మారబోయిన రాముయాదవ్, దాసరి వెంకటేశ్వర్లు, దాసరి లింగమల్లు, మద్దెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యమే.. రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థుల మధ్య గొడవ కత్తులతో దాడి- ఎస్ఎఫ్ఐ

### అవి హాస్టళ్లా లేక బాల నేరస్తుల జైళ్లా?

### హాస్టళ్ల లోకి కత్తులు ఎలా వచ్చాయి?

### పిల్లల జీవితాలతో చెలగాటం..

**పెనుబల్లి, ఫిబ్రవరి 17(జనంసాక్షి)**

అవి సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టళ్లా? లేక సినిమా హాళ్లా,బాలుర జైళ్లాఅని ఎస్ ఎఫ్ ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ సాయి శేషు అన్నారు, సినిమా చూసే వ్యవహారంలో విద్యార్థుల మధ్య గొడవలు జరిగి కత్తులతో పొడుచుకొని హాస్పటల్ కు వెళ్లే దాకా ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారు, సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు, కేర్ టేకర్ ఏం చేస్తున్నారు, వీరంతా ఎక్కడున్నారు, అసలు హాస్టల్ లో విద్యార్థులకు కత్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు, ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య జరిగిన గొడవకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని బెజవాడ సాయి శేషు ఆరోపిస్తున్నారు, జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు కత్తులతో దాడి చేస్తున్న సమయంలో అక్కడ ఉన్న ఉపాధ్యాయులు, అధికారులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు, విద్యార్థుల మధ్య జరిగిన గొడవలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు, పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఇటువంటి గొడవలు జరగడం వలన విద్యార్థులపై ప్రభావం చూపుతుందని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఇలాప్రోలు మణికంఠ,పెనుబల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు భాను శ్రీకర్,స్వామి, కల్లూరు మండల అధ్యక్షుడు ప్రేమ్, నాయకులు తరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

◆ శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన మాజీ ఎమ్మెల్యే రేగా

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం రాజీవ్ నగర్ కాలనీలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని రేగా యూత్ బానోత్ శ్రీను ఆధ్వర్యంలో సత్యసాయి స్కూల్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు పాల్గొని ముందుగా కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే రేగా ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. వారితోపాటు సుమారుగా 100 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధించడంలో కెసిఆర్ ముందుండి నడిపించి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగినదని, కెసిఆర్ పాలనలో 10 సంవత్సరాలు పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని, దానిలో ఎటువంటి సందేహం లేదన్నారు. భద్రాచల శ్రీరాముని ఆశీస్సులు కెసిఆర్ కి ఎల్లవేళలా ఉంటాయని వారన్నారు. ఈ సందర్భంగా రేగా యూత్ రేగా కాంతారావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బూర్గం పహాడ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్, పోడియం ముత్యాలమ్మ, ఉద్యమకారులు నరేందర్, సారపాక టౌన్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బొల్లు సాంబశివరావు, బిట్ర సాయిబాబా, వోలదాసు సాలయ్య, పూర్ణ, లక్ష్మి రెడ్డి, బొబ్బిలి, బెజ్జంకి కనకా చారి, గుగులోత్ అశోక్, కృష్ణ, చెరికాని శివ, ఎక్స్ ఎంపిటిసి వెంకటరమణ, పంగి సురేష్, చరణ్, మిట్ట కంటే సురేందర్ రెడ్డి, అలీమ్ పాషా, సూది పాక ఈశ్వర్, సాయి, వంశీ, సాయి, శ్రీను, నాని, కుర్సం వెంకన్న, తుంగ నాగయ్య, తుపాకుల రవి, ఉప్పుసాక సురేష్, కోట జయరాజ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





దమ్మపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# రాష్ట్రంలో రెండు పార్టీలకు ఓట్లు అడిగే ముఖం లేదు

## ఎంపీ ఈటల రాజేందర్..

**మిర్యాలగూడ., ఫిబ్రవరి 17 ( జనం సాక్షి)**

ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం నాడు అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి,జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి,బేతి సుభాష్ రెడ్డి,సునీత రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రెండు పార్టీలకు ఓట్లు అడిగే ముఖం లేదని,అభ్యర్థులను పెట్టే దమ్ములేదని నిరుద్యోగసమస్య పరిష్కరించకుండా యువతను దేశాభివృద్ధిలో బాగం చేయకుండా ముందుకు పోలేమని మోదీ తపన పడుతున్నారు. అందుకే ప్రభుత్వ స్కూల్స్ తో పారు ప్రైవేట్ స్కూల్స్ కూడా ల్యాబ్స్ ఏర్పాటుకు నిధులు అందిస్తున్నారని, ఉద్యోగులు కల్పించే కంపెనీలకు రాయితీలు ఇస్తున్నారని తెలియజేశారు.అబ్దుల్ కలాం ను అవమానించిన అమెరికా స్థాయి నుండి మోడీని గౌరవించిన తీరుకు మనం చూస్తున్నామని, ఇది మోదీ విజయమని తేలియజేశారు.ఇప్పుడు స్కాములు లేవని మంత్రులు జైళ్లకు పోవడం లేదని సుపరిపాలన అందిస్తున్నారని తేలియజేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇంకా కొన్ని సీట్లు ఇస్తే బాగుండు అనే భావన ప్రజల్లో బలంగా పెరిగింది కాబట్టే మహారాష్ట్ర హర్యానా డిల్లీలో బీజేపీని గెలిపించారని తేలియజేశారు. ప్రశాంతత, సుస్థిరత, గొప్ప ఆర్థిక వ్యవస్థ



కావాలన్న సంస్కృతి సంప్రదాయం కాపాడాలన్నా మన గౌరవం పెరగాలన్నా మోడీని మళ్లీ గెలిపించాలని ప్రజలను కుంటున్నారని తేలియజేశారు. టీచర్లకు అన్నివేళలా అండగా ఉన్నది బీజేపీ 317 జీఓకి వ్యతిరేకంగా కొట్లాడింది బీజేపీ 317 జీఓ వల్ల టీచర్లు ఆత్మహత్యలు చేసుకున్నా కెసిఆర్ పట్టించుకోలేదని అధికారంలోకి రాగానే మారుస్తా అన్న రేవంత్ సప్పుడు చేయడం లేదని,పదవీవిరమణ డబ్బులు రావాలంటే 10 శాతం లంచం ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందని, దాచుకున్న డబ్బులు ఇవ్వమంటే దిక్కులేదని, ఐదు డిఏలు పెండింగ్, 371 బాధలు పోలేదని రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవని విద్య నాశనం అయ్యిందని తేలియజేశారు. ప్రైవేట్ కాలేజీలో ఫీజు రీఎంబర్స్మెంట్ కెసిఆర్ మూడేళ్లు, రేవంత్ ఇప్పుడు సంవత్సరన్నరగా పెండింగ్ పెట్టారని,డబ్బులు విడుదల చేయమంటే రేవంత్ సెటిల్మెంట్ కి రమ్మంటున్నారని ఇంతకంటే నీచం ఏమన్నా ఉందా అని ప్రశ్నించారు. నల్లగొండలో 13 కాలేజీలున్నాయి 10 మూతపడ్డాయి. కాలేజీలు నడపలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అందుకే మూకుమ్మడిగా బీజేపీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు. బీజేపీ సర్కార్ కూడా వస్తేనే రాష్ట్రం అప్పులు తీరతాయి, విద్య, వైద్యం బాగుపడుతుందని భావిస్తున్నారని తెలియజేశారు.మీరంతా విజ్ఞులు, తెలిసిన వాళ్ళు, డ్రైవింగ్ ఫోర్స్ కాబట్టి ఓటు వేసి గెలిపించండని కోరారు.



సూర్యాపేట : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.
అంబేద్కర్ చౌరస్తానుండి రామలింగేశ్వర స్వామి గుడివద్దకు బైక్ ర్యాలీ గా బయలుదేరి, కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వమే తిరిగి రావాలని ఆకాంక్షించారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలను నాటినారు.





ఇల్లందులో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కే చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలలో తల సేమియా బాధితులకి బ్లడ్ డొనేట్ చేసిన కెసిఆర్ అభిమాని భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ యువజన నాయకులు భూక్య సురేష్ నాయక్



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను టేకులపల్లి మండల కేంద్రంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలు టేకులపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు.

# హత్యాయత్నం కేసులో ఇరువురు నిందితులకు జైలు శిక్ష, జరిమాన

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** ఒక వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన ఇరువురు నిందితులకు కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ హుజూర్ నగర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ సోమవారం తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అమరవరం గ్రామానికి చెందిన గుంజ చిన్న సైదులు అనే సుతారి మేస్త్రి 8 ఆగస్టు 2017న తన పని నిమిత్తం హుజూర్ నగర్ కు తన మోటార్ సైకిల్ పై వచ్చి తిరిగి అదే రోజు రాత్రి తన గ్రామానికి వెళుతూ ఉండగా మార్గమధ్యంలో స్థానిక అంబేద్కర్ కాలనీ దాటిన తర్వాత లక్కవరం రోడ్ లో తన మోటార్ సైకిల్ పై నుండి కిందపడి స్పృహ కోల్పోయి ఉండడాన్ని కొంతమంది వ్యక్తులు గమనించి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి హుజూర్ నగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు చిన్న సైదులు ఆరోగ్య పరిస్థితిని గమనించి ఆరోగ్యం విషమించటంతో మెరుగైన వైద్యం కొరకు ఖమ్మంకు తీసుకు వెళ్ళవలసిందిగా సూచించారు. విషయాన్ని తెలుసుకున్న చిన్న సైదులు తండ్రి గుంజ బుడ్డయ్య తన కుమారుడిని ఖమ్మంలోని మమతా హాస్పిటల్ లో చేర్పించి మరుసటి రోజు హుజూర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ ఐ రంజిత్ రెడ్డి రోడ్డు ప్రమాద కేసుగా భావించి 337 ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇంతలో ఆరోగ్యం కుదుటపడటంతో ఇంటికి తిరిగి వచ్చిన గుంజ చిన్న సైదులు తనపై అమరవరం గ్రామానికి చెందిన రాజుల వీరలింగం అనే వ్యక్తి మరొక వ్యక్తితో కలిసి వచ్చి తన మోటార్ సైకిల్ ను అక్రమంగా బలవంతంగా అడ్డగించి తనపై కర్రలతో దాడి చేసి కడుపులో బలంగా బుద్ధి తన్ని కింద పడవేసినారని తాను కేకలు వేయడంతో అక్కడికి సమీపంలో ఉన్నవారు రావడానికి గమనించి వారు వారి మోటార్ సైకిల్ పై పారిపోయినారని తెలుపుగా ఎస్ ఐ రంజిత్ రెడ్డి కేసు సెక్షన్ ను ఐ పీ సీ 337 నుండి ఐ పి సి సెక్షన్లు 341, 307 కింద మార్పు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తన దర్యాప్తులో అమరవరం గ్రామానికి చెందిన రాజుల వీర లింగం అనే వ్యక్తి తన సోదరితో గుంజ చిన్న సైదులు అక్రమ సంబంధం ఏర్పరచుకున్నాడని కక్షగట్టి అతనిని ఎలాగైనా చంపాలని పథకం రచించి సమయం కొరకు వేచి చూస్తూ ఆగస్టు 8, 2017 న రాత్రి సమయంలో గుంజ చిన్న సైదులు ఒంటరిగా మోటార్ సైకిల్ పై తిరిగి తన గ్రామానికి వెళుతుండటాన్ని అనువుగా చేసుకుని తన సమీప బంధువైన హుజూర్ నగర్ లోని అంబేద్కర్ కాలనీకి చెందిన మోదాల నవీన్ సహాయం తీసుకుని ఇరువురు కలిసి హుజూర్ నగర్ పట్టణం దాటిన తర్వాత లక్కవరం రోడ్డులో ఏకాంత ప్రదేశంలో కాపుగాసి తన మోటార్ సైకిల్ పై ఒంటరిగా వెళున్న గుంజ చిన్న సైదులు ను అక్రమంగా అడ్డగించి హత్యాయత్నానికి పాల్పడినట్లుగా దర్యాప్తులో తేలడంతో అప్పటి ఎస్ ఐ రంజిత్ రెడ్డి వారి ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపి వారిపై న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో న్యాయమూర్తి జిట్టా శ్యాం కుమార్ పదిమంది సాక్షులను సుదీర్ఘంగా విచారించారు. సాక్షుల విచారణలో నిందితులు ఇరువురి పై నేరం నిరూపణ కావడంతో హత్యాయత్నానికి పాల్పడిన రాజుల వీర లింగంమోదాల నవీన్ లకు ఒక్కొక్కరికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు జరిమానా విధిస్తూ సోమవారం న్యాయమూర్తి జట్టా శ్యాం కుమార్ తీర్పు వెలువరించారు. జరిమానా పైకం చెల్లించనట్లయితే ఒక్కొక్కరు మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని, అలాగే బాధితుణ్ణి అక్రమంగా అడ్డగించినందుకుగాను ఒక్కొక్కరికి 500 రూపాయలు జరిమానా, జరిమానా చెల్లించనట్లయితే ఒక్కొక్కరు ఒక నెల రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. జరిమానా పైకం మొత్తం 51000 నుండి 50 వేల రూపాయలను బాధితుడు గుంజ చిన్న సైదులు కు అప్పీల్ సమయం పూర్తయిన తర్వాత అందజేయాలని మిగతా వెయ్యి రూపాయలను ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. కాగా ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిరివేరు వెంకటేశ్వర్లు వాదించగా స్థానిక ఎస్ ఐ ముత్తయ్య సూచనల మేరకు కోర్టు కానిస్టేబుల్ రాము ప్రాసిక్యూషన్ కు సహకరించారు.



## గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమం

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం గాంధీనగర్ (బొగ్గు సూరా) కి చెందిన అంగన్వాడీ కేంద్రంలో ఐటీసీ మిషన్ సునెహ్రా కల్ -ఐజీడీ సంస్థ వారు శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమాదేవి, స్కూల్ టీచర్ మంగమ్మ, శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్స్ రచన, మంగమ్మ, ఈశ్వరి, ఐజీడీ సంస్థ నుండి ఫీల్డ్ కోఆర్డినేటర్ అభిషేక్, భరత్ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ ముందుగా గర్భిణీ స్త్రీ లకు శుభాకాంక్షలు తెలుపుతూ గర్భిణీగా ఉన్న సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలను గుర్తుచేశారు. ఆహారం పట్ల శ్రద్ధ వహించి మంచి పోషణ తో కూడిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీ లకు ప్రధానంగా రక్త హీనత (అనీమియా ) గురించి ప్రస్తావించారు. అనీమియా బారిన పడకుండా మంచి పోషణ తో కూడిన ఆహారం తీసుకోవటంతో పాటు తప్పనిసరిగా రెగ్యులర్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు చిరుధాన్యాలు ప్రాముఖ్యతను గురించి వివరించారు. 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చెయ్యడం, చిన్నారుల తల్లిదండ్రులకు, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఎంతో సంతోషం కలిగిచిందన్నారు.

## ప్రజలకి అందుబాటులో ఇండియన్ గ్యాస్ సేవలు

### ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య



**ఆళ్లపల్లి ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**

ప్రజలకి అందుబాటులో ఇండియన్ గ్యాస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ముఖ్య అతిథులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీ ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఆళ్లపల్లి మండల ప్రజలకు గతంలో గ్యాస్ సేవలు అందుబాటులో లేక సుదూర ప్రాంతమైన ఇల్లందు నుండి గ్యాస్ బండ్లు రావడంతో ప్రజలపై రవాణా ఖర్చు పడి గ్యాస్ ధర పెరగడంతో ఇబ్బంది పడేవారు . ఇక మండల కేంద్రంలో గ్యాస్ సేవలు అందుబాటులోకి రావడంతో కొంత ఉపశమనం కలుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ పూనెం నరసయ్య, ధనలక్ష్మి, భరత్, భార్గవ్ ముఖ్య అతిథులు స్థానిక ఎస్సై రతీష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య,వ్యాపారస్తులు బూరుగడ్డ రాములు, సంక ప్రభాకర్, నరెడ్ల వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.



## త్రివేణి విద్యా సంస్థలకు చాత్రలయ పురస్కారం

**ఖమ్మం, (జనం సాక్షి):**

విద్యారంగంలో చేస్తున్న కృషికి గర్వ కారణంగా సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు త్రివేణి విద్యా సంస్థకు ఛాత్రలయ పురస్కార్ (బెస్ట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్) అవార్డును అందించారు. లలిత కళా తోరణం, హైదరాబాద్ లో హట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సినీనటులు రావు రమేష్ చేతుల మీదుగా ఈ అవార్డు ను విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి స్వీకరించారు. ఇదే కార్యక్రమంలో సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్ష లో ఖమ్మం త్రివేణి స్కూల్లో 8వ తరగతి చదువుతున్న లోచన్ డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంక్ మరియు 10వ తరగతి చదువుతున్న జోషిక డిస్ట్రిక్ట్ రెండవ ర్యాంక్ సాధించి బహుమతులను స్వీకరించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ త్రివేణి కీర్తి ప్రతిష్టలను నలు దిక్కులా వ్యాపించేలా చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వూరే రాములు జ్ఞాపకార్థంతో క్రీడా పోటీలు

### ఎంసిసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన నవీన్ కుమార్..



చింతపల్లి, ఫిబ్రవరి 17(జనంసాక్షి)

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వూరే రాములు (రాష్ట్రపతి) స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ,చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ భీమనమోని యాదయ్య ప్రారంభించారు, సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం తోపాటు శరీర దారుఢ్యం పెరిగేందుకు ఉపయోగపడతాయని క్రీడల్లో గెలుపోటములు సహజమని ఆటలను స్ఫూర్తిగా తీసుకావాలన్నారు... క్రీడల్లో గెలిచిన వారికిమొదటి బహుమతి 50,000/-, రెండవ బహుమతి 30,000/-, 1.టోర్నమెంట్ లో హ్యాట్రిక్ వికెట్ తీసిన వారికి 1000/- బహుమతి, 2. టోర్నమెంట్ లో హ్యాట్రిక్ సిక్స్ కొట్టిన వారికి 1000/- బహుమతి, 3. గ్రౌండ్ బయట సిక్స్ ను క్యాచ్ పట్టిన ఆడియన్స్ కు 501/ మ్యాన్ ఆఫ్ ద సిరీస్ దాత పుల్కరం శేఖర్:- 3333/- బహుమతి అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## టిపిఎస్డిఎఫ్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 17 ( జనంసాక్షి ) :

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల డిస్టిక్ ఫోరం టిఎస్జిఓస్ టేబుల్ క్యాలెండర్ ను నల్గొండ జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సరస్వతి, జాయింట్ సెక్రెటరీ పి. డాకు నాయక్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ బాలరాజు రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు కె. ధన్ సింగ్, జి. వెంకటయ్య, బి. నరసింహులు, జి. కృష్ణ, సురేష్, సైదులు, కోటేష్, శిరీష, గిరిజ, శిల్ప, అనిత, శోభ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పంట రుణం కావాలా...
# అయితే ఇన్సూరెన్స్ పాలసీ చేయాల్సిందే

## రైతులకు కొర్రీలు పెడుతున్న.. బ్యాంక్ అధికారులు..




**తుంగతుర్తి ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**
పంట రుణం కోసం బ్యాంకు కు వెళ్లిన రైతులకు బ్యాంక్ అధికారులు చుక్కలు చూపెడుతున్నారు. పంట రుణం కావాలంటే తప్పనిసరిగా ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాల్సిందే అంటూ కరాకండిగా చెప్పడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు లేనిది పంట రుణానికి ఇన్సూరెన్స్ పాలసీ చేయాలని అనడం ఎంతవరకు సబబని బ్యాంక్ అధికారులను రైతులు ప్రశ్నిస్తున్నారు. మాకు వచ్చేదే పంట రుణం 60000 అయితే అందులో ఇన్సూరెన్స్ పేరా డబ్బులు కట్ చేసుకుంటే మేము ఎలా వ్యవసాయం చేసేది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీ బాధలు మాకెందుకు చెబుతారు అంటూ మా బ్యాంకు నిబంధనల మేరకు తప్పనిసరిగా పంట రుణం కావాలంటే ఇన్సూరెన్స్ పాలసీ చేయాల్సిందే అంటూ కొర్రీలు పెడుతుండడంతో రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు బ్యాంకుల్లో పడిదాపులు కాస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో రైతులు బ్యాంక్ అధికారులు చెప్పినట్లు ఇన్సూరెన్స్ పాలసీ పేపర్లపై సంతకాలు చేస్తూ పంట రుణం తీసుకుంటున్నారు.

**బ్యాంకు సారు..** నాకున్నది రెండు ఎకరాల వ్యవసాయ పొలం. నాకు వచ్చేది పంట రుణం 60 వెలు ఇందులో మీరు ఇన్సూరెన్స్ కింద 6000 పైగా కట్ చేస్తే మేము ఎట్లా వ్యవసాయం చేసేది సారు అంటూ బ్యాంక్ అధికారులను రైతులు వేడుకుంటున్న బ్యాంక్ అధికారుల మనసు కరగడం లేదు ఇలాంటి సంఘటనలు తుంగతుర్తి మండల కేంద్రం లోని ఎస్బిఐ బ్యాంకులో జరుగుతుంది.. కొందరు రైతులు తాము ఇన్సూరెన్స్ పాలసీ చేయమని కరాకండిగా చెబుతున్న వారిని బ్యాంకు అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు బ్యాంకు లోనే ఉండేటట్లు చేసి వారిని ఇబ్బందులు పెడుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఇది మా బ్యాంకు రూల్ అంటూ రేపు మీకు ఏదైనా జరిగితే గ్యారంటీ ఏంది అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. దీంతో రైతులు తప్పని పరిస్థితుల్లో ఇన్సూరెన్స్ పాలసీలు చేసి పంట రుణం తీసుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలెక్టర్ స్పందించి ఇన్సూరెన్స్ పాలసీ లేకుండా పంట రుణాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇచ్చే విధంగా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు..

**బ్యాంకు మేనేజర్ వివరణ..**
ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ ను వివరణ కోరగా మా రూల్స్ మాకు ఉంటాయి అయినా మేము బలవంతంగా ఎవరిని పాలసీ చేయించడం లేదని వారు ఇష్టం తోటే పంట రుణానికి ఇన్సూరెన్స్ పాలసీ చేస్తున్నామన్నారు



## లింగారెడ్డి సార్ భౌతిక గాయానికి జగదీశ్ రెడ్డి నివాలి



**ఆత్మకూర్ ఎస్.. (జనంసాక్షి):**
మండల పరిధిలో నీ ఏనుబాముల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు పబ్లిక్ క్లబ్ మాజీ సభ్యులు గుజ్జేటి లింగారెడ్డి 80. అనారోగ్యంతో ఆదివారం మృతిచెందగా మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి లింగారెడ్డి మృత దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. లింగారెడ్డి సార్ టిఆర్ఎస్ పార్టీకి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులకు కాకుండా సమాజానికి సైతం సామాజిక పాఠాలు నేర్పారని ఆయన తెలిపారు. ఎన్నో రాజకీయ పదవులు అవకాశాలు వచ్చినప్పటికీ లెక్కచేయకుండా సమాజానికి ఏదో ఒకటి చేయాలన్న తపన గల లింగారెడ్డి సార్ మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు జూలకంటి జీవన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,గంపల సుందర్, మట్టపల్లి గురువయ్య, లింగయ్య, తిప్పిరెడ్డి ఉపేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుజ్జేటి కాంత రెడ్డి, మల్లారెడ్డి, బొల్ల లక్ష్మా రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పెట్రోల్ బంకుల్లో రేషన్ దుకాణాల్లో తనిఖీలు..






**చింతపల్లి, ఫిబ్రవరి 17(జనంసాక్షి)**
పెట్రోల్ బంకుల్లో ఇంధన నాణ్యత తో పాటు వాహనాలకు ఎయిర్ ను కూడా ఉచితంగా నింపడానికి అందుబాటులో ఉంచాలి ,పెట్రోల్ బంకులలో మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని వినియోగ దారుల ఆదరణ పొందేలా నిర్వహణ ఉండాలని అదేవిధంగా మరుగుదొడ్లను కూడా శుభ్రంగా ఉంచాలని పౌర సర ఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహశీ ల్దార్ మాచన రఘునందన్ అన్నారు... చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రంలో వున్న పెట్రోల్ బంకును , మదనపురం గ్రామంలో వున్న రేషన్ దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు.... ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో మరుగు దొడ్ల నిర్వహణ లోపభూయిష్టంగా ఉందని ఆక్షేపించారు. ఏవో కారణాలు చెప్తూ టాయిలెట్స్ ను సరిగా మెయింటైన్ చేయడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయా న్నారు.పెట్రోల్ బంకులో గనక మరుగు దొడ్ల నిర్వహణ సరిగా లేకపోతే చమురు సంస్థలు జరిమాన విధించే అవకాశం ఉందని రఘునందన్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నోస్టాక్ బోర్డు పెట్టవద్దని పెట్రోల్ బంకు యాజమాన్యాలకు రఘునందన్ సూచించారు.పెట్రోల్ బంకు యాజమాన్యాలు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పెట్రోల్ పోసే నాజిల్ (గన్)పని తనం గురించి సిబ్బంది లో అవగాహన కల్పించారు... వారి వెంట వెంకటపేట ఆంజనేయులు ఉన్నారు..

## ఘనంగా ధ్వజస్తంభారోహణ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం

**నల్లగొండ టౌన్,ఫిబ్రవరి17,జనం సాక్షి**
నల్లగొండ పట్టణంలోని పదో వార్డు నీలగిరి కాలనీ లో లక్ష్మీనరసింహస్వామి దేవాలయం యంత్ర విగ్రహా ధ్వజస్తంభ గోపుర శిఖర ప్రతిష్టాప మహెూత్సవం సోమవారం యాగశాలలో ద్వారా తోరణం పూజా,బలి మహా పూర్ణాహుతి, కుంభయాత్ర అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆంజనేయ చండ ప్రచండ గురుడ నూతన శిలా ధ్వజస్తంభ విమాన శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభ సంరోక్షణ ప్రధమారాధన దర్శన నివేదన,మంగళ శాసనం శ్రీ లక్ష్మీనరసింహస్వామి శాంతి కళ్యాణం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణతో ప్రతిష్టాపన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నీలగిరి కాలనీ దేవస్థానం అభివృద్ధి కమిటీ,కాలనీవాసులు,మహిళలు,భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.




## అబాకస్ పోటీ పరీక్షలలో
## విజయం సాధించిన అక్షర

చిట్యాల ఫిబ్రవరి 17(జనం సాక్షి)
చిట్యాల పట్టణంలో కృష్ణవేణి విద్యాలయం ఐదవ తరగతి విద్యార్థిని ఏం అక్షర అబాకాస్ పోటీ పరీక్షలలో విజేతగా నిలవడం జరిగింది.ఆదివారం నాడు రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ పాల్గొని విజేత ఏం అక్షరకు అవార్డు అందజేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ కే శ్రీధర్ ప్రధానోపాధ్యాయులు హరిశంకర్ విజేతను అభినందించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అబాకస్ వేదికగా గణితశాస్త్రంలో గొప్ప నైపుణ్యం సాధించాలని విద్యార్థు లు నైపుణ్యం పెంపొందించుకోవాలని కృష్ణవేణి విద్యార్థులు ప్రతి పోటీ పరీక్షలో ముందుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశం ను కలిసిన గోకులకృష్ణ
## యాదవ సంఘం సభ్యులు

**చిట్యాల ఫిబ్రవరి 17(జనం సాక్షి)**
చిట్యాల పట్టణంలో శ్రీ గోకులకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును మర్యాదపూర్వకంగా కలసి పట్టణంలో సంఘం భవన నిర్మాణానికి సహకారాన్ని అందించాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ రాబోయే రోజుల్లో కచ్చితంగా యాదవ సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని భవనం ఏర్పాటుకు ఖచ్చితంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్,కడారి సత్యనారాయణ, సాగర్ల మహేష్,నీలా నరేష్, నారాబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడాకారులకు
## రెండు బహుమతులు అందజేత

**పెన్ పహాడ్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :**
మునగాల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అమ్మ నాన్న ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్ వి ప్రసాద్ పెన్ పహాడ్ మండలం చీదెళ్ళ గ్రామంలో లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన తెలుగు రాష్ట్ర మహిళ ఇన్విటేషన్ కబడ్డీ పోటీల్లో బెస్ట్ రైడర్, డిపెండెర్ కు రెండు బహుమతులు కబడ్డీ నిర్వహణ కమిటీ, ఆలయ చైర్మన్,నిర్వహణ కమిటీతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వహణ కమిటీ మరియు చైర్మన్ మాట్లాడుతూ.. జాతర సందర్భంగా నిర్వహించిన కబడ్డీ క్రీడా క్రీడాకారులకు రెండు బహుమతులు అందజేసిన ఎల్.వి ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్ వి ప్రసాద్ మాట్లాడుతూ. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి జాతర



**నలగొండ టౌన్,ఫిబ్రవరి17, జనం సాక్షి**
నల్లగొండ పట్టణ పరిధిలోని మర్రిగూడెంలో గ్రామస్థాయిలో జరిగే శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి జాతర ను సోమవారం యాదవ కులస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ జాతరను యాదవులు గత కొన్ని శతాబ్దాలుగా అత్యంత వైభవంగా ఆనవాయితీగా గంగ దెబ్బ,బోనాలు,ముక్కులు సమర్పణ,పొడుపు గొర్రె,మాణిక్యమ్మ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.నలగొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు స్వామి వారి జాతరలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.ఈ జాతరలో కుల పెద్దలు సుంకర బోయిన మల్లయ్య యాదవ్,బుర్ర గట్టయ్య యాదవ్,మాజీ ఎంపీటీసీ కడారి యాదయ్య యాదవ్, అధ్యక్ష కార్యదర్శులు మర్రి సత్తయ్య యాదవ్,దొండా వెంకన్న యాదవ్,తెలుసూరి లింగస్వామి యాదవ్, నల్లబోతు సుధాకర్ యాదవ్,నగేష్ యాదవ్,వెంకన్న యాదవ్,లచ్చయ్య యాదవ్,నరసింహ,మాధవ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్ 8 నుండి తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

## మార్చ్ 9న స్వామివారి కల్యాణ మహోత్సవం

**చిట్యాల ఫిబ్రవరి 17(జనంసాక్షి)**
చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవ లగ్నపత్రికను కార్యక్రమంను వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆలయ చైర్మన్ ఓర్సు రాజు మాట్లాడుతూ మార్చ్ నెలలో తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుంది.మార్చ్ 8న గుట్టపైకి ఫలహారం బండ్లు,9న స్వామివారి కల్యాణ మహోత్సవము,10న తిరుమలనాథ స్వామి రథోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్,పొట్లపల్లి చిన్న స్వామి, ఏర్పుల గణేష్,ముద్దసాని రమణారెడ్డి,నీలకంఠం లింగస్వామి, మాచర్ల యాదగిర,ఒర్సు శ్రీను, నూతి వెంకటేశం,ఎద్దుల రఘుపతి రెడ్డి,వేల్పుల నరసింహ,ఆవుల జానయ్య,బండారు వెంకన్న, ఎదుల అజిత్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి



కంచర్ల గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

## మండల వైద్యాధికారి అశ్విని కుమార్

**రామన్నపేట, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**



గర్భిణీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్ సూచించారు.ఫిబ్రవరి 20 నుండి మార్చి 30 మధ్యలో డెలివరీకి వున్న మహిళల ఇంటికి వెళ్లి వాళ్ళతో మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్లు , వైద్య సిబ్బంది సోమవారం రామన్నపేట, వెల్లంకి, లక్ష్మాపురం, కొమ్మాయిగూడెం, ఎన్నారం, శోభనాద్రిపురం, పల్లివాడ గ్రామాలలో గర్భిణీ స్త్రీల తలుపు తట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో డెలివరీ అయితే కలిగే లాభాలు,నార్మల్ డెలివరీ యొక్క ప్రాముఖ్యతను, ప్రైవేట్ హాస్పిటల్ లో డెలివరీ అయితే కలిగే నష్టాలు, డబ్బు ఖర్చు గురించి గర్భిణీ స్త్రీ తో పాటు కుటుంబ సభ్యులకు వివరించారు. మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు.
విజిటింగ్ స్పెషల్ ఆఫీసర్స్ స్వచ్ఛందంగా ఒక న్యూట్రిషన్ డ్రై ఫ్రూట్స్ తో కూడుకున్న కిట్, పండ్లు అందజేశారు. రక్తహీనతను అధిగమించడానికి తీసుకోవాల్సిన ఆహారం, హై రిస్క్ ఉన్న గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. డెలివరీ టైం దగ్గరకు వచ్చిన లేదా ఏ విధమైన ఇబ్బంది కలిగిన వెంటనే ఆశలకు లేదా వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చి గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లాలని సూచించారు. హై రిస్క్ ఉన్న కేసు ను108 వెహికల్ లో ఆశ తోడుగా వచ్చి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు పంపిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్ ఎంపీడీవో యాకూబ్ నాయక్ స్పెషల్ ఆఫీసర్లు ఎండి రావూఫ్, కే రాఘవరెడ్డి, వెంకటరమణ డాక్టర్ కళ్యాణి సిహెచ్ఓ చంద్రకళ ఆరోగ్య బోధకుడు గోపాల్ ఎమ్ ఎల్ హెచ్ పి లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.







# పెద్దగట్టు జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ ఎమ్మెల్యే

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**
రాష్ట్రంలో రెండోవ అతి పెద్ద జాతర అయినటువంటి పెద్దగట్టు (లింగమతుల)జాతర ఘనంగా ప్రారంభం కావడం జరిగింది. అందులో భాగంగ సోమవారం నాడు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి వెంట డీసిసీ అద్యక్షులు కేతావత్ శంకర్ నాయక్,సిద్దు నాయక్,నరసింహ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు....

## ముగిసిన వేలం ప్రక్రియ ఆలయ ఛైర్మన్ పోదిల శ్రీనివాస్...

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 (జనం సాక్షి)**
మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో కొలువై ఉన్నటువంటి శ్రీ శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో సోమవారం నాడు ఉదయం 10 గంటలకు లడ్డు , పులిహోర,కొబ్బరి కాయలు, మరియూ పార్కింగ్ ఒక సంవత్సరం కాల పరిమితి బహిరంగ వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలంపాటలో 1)కొబ్బరికాయలు%డ%పూజ సామాగ్రి పాట (చిట్టిప్రోలు సురేష్ బాబు 1లక్ష,31వేల రూపాయలు)
2) లడ్డు,పులిహోర (బొడ్డు ఆంజనేయులు 83 వేల రూపాయలకు)
3)వాహనాలు పార్కింగ్ బసంత్ సాహు 30 వేల రూపాయలకు వేలంపాట దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ పొదిల శ్రీనివాస్,దేవాలయ కార్యనిర్వహణ అధికారి బి.జ్యోతి మరియు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి,ఆలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు..



# ఈద్గాను పరిశీలించిన ఎమ్మెల్యే బాలునాయక్

**దేవరకొండ, ఫిబ్రవరి 17(జనంసాక్షి)**
రంజాన్ పండుగ సమీపిస్తున్న సందర్భంగా సోమవారం రోజు స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ దేవరకొండ ఈద్గా ను పరిశీలించారు.సోమవారం ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ యునూస్ లతో కలిసి వారు ఈద్గా ను సందర్శించారు. త్వరలో రంజాన్ పండుగ సమీపిస్తున్నందున ప్రత్యేక ప్రార్థన ల కోసం ఈద్గా కు విచ్చేసే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.వారి వెంట దేవరకొండ మార్కెట్ డైరెక్టర్ సయ్యద్ దస్తగిర్, మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ ఖాజా మొహినొద్దీన్, సయ్యద్ మొయిన్ పాషా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## డెక్కన్ సిమెంట్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ బహుకరణ

**పాలకవీడు(జనంసాక్షి):**
మండలంలో డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్,భవానిపురం సంస్థ యాజమాన్యం సౌజన్యంతో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ యస్.నాగ మల్లేశ్వర రావ్, కొమటికుంట గ్రామ ప్రజల సౌకర్యార్థం సుమారు డెబ్బై వేల రూపాయల విలువ చేసే అధునాతన బాడి ఫ్రీజర్ బాక్సును కోమటికుంట గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగలక్ష్మి కు అందచేసారు. కోమటికుంట గ్రామ ప్రజలు బాడి ఫ్రిజర్ అందజేసిన డెక్కన్ సిమెంట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
పెద్దగట్టు జాతరలో భాగంగా సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాటు పలువురు ప్రముఖులు లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో బోడె రామచందర్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్, పిల్లి రామరాజు యాదవ్, లల్లు ముదిరాజ్, సంఘం సూర్యారావు, మేకల రాములు, తమ్మడబోయిన అర్జున్ తదితరులున్నారు.

